## సాక్ష్యము - Sis. Shiny Testimony:

సీయోను సంఘ సభ్యులకు ప్రభువును రక్షకుడైన యేసుక్రీస్తు నామములో శుభాబివందనములు

నా పేరు షైని. నేను విజయవాడ నుండి హైదరాబాదుకు ఉద్యోగ నిమిత్తము వచ్చాను. ఈ సంఘము నా యెడల కనుపరచిన ప్రేమాభిమానములు నేను మరువలేను. ఈ సంవత్సరము జనవరి నుండి ఇప్పటి వరకు ఈ సంఘంలో నన్ను స్వీకరించిన విధానం నాకెంతో నచ్చింది. ప్రత్యేకముగ జాన్ పాల్ అంకుల్ ఎంతగానో ప్రోత్సహించారు. నేను అంకుల్ ని చూసినప్పుడు నిజముగా దేవుని సేవకుని చూసినట్టు అనిపించింది. అంకుల్ నన్ను సంఘానికి రమ్మని అడగడం, Special Meetingsకి పిలవడం చాల మంచిగ అనిపించింది. నేను చాలా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అంకుల్ ఇంకా దేవుని సేవలో నూరంతలుగా వాడబడాలని హృదయపూర్వకముగా ప్రార్ధిస్తున్నాను.

డేవిడ్ పరదేశి గారికి, హెప్సిబా పరదేశి గారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు. నా యెడల కనుపరచిన ప్రేమను బట్టి, హాస్పిటల్ పరిచర్యకు పిలిచి నన్ను ప్రోత్సహించినందుకు వందనములు. ప్రత్యేకముగ హెప్సిబా అక్కతో మాట్లాడుతుంటే చాలా సంతోషం అనిపించింది. వారి కుటుంబాన్ని కూడ దేవుడు బహుబలముగా తన పరిచర్యలో వాడుకోవాలని ప్రార్ధిస్తున్నాను.

సహో. రేవతికి కూడా చాలా కృతజ్ఞతలు తెలుపుచున్నాను. నేను పెంతెకొస్తు సిద్ధాంతముగల సంఘములో పుట్టి పెరిగాను. మా తలిదండ్రులు సంఘమును నడిపిస్తున్నారు. నా సహ ఉద్యోగి రేవతి ఈ సంఘమును పరిచయం చేసింది. మొదటిలో ఇక్కడికి రావుటకు కొంచం సందేహించినప్పటికి తరువాత ఎన్నో ఆత్మీయ పాఠాలు నేర్చుకున్నాను, నా స్వంత కుటుంబమునకు వెళ్ళుతున్నట్లు అనిపించింది. విధేయత అనగా ఏమిటో మరియు వెలుగులో ఎలా నడవవలెనో ఎన్నో ఆత్మీయ సంగతులు నేర్పించిన మీకందరికి చాలా చాలా కృతజ్ఞతలు.

ఇప్పుడు నేను విజయవాడకు Transfer అయ్యాను. నేను Transdyne అనే సంస్థలో పని చేస్తున్నాను. నాకు ఒక సహోదరి, తను బయోటెక్నాలజీలో మాస్టర్స్ చేసింది. మా నాన్నగారు ప్రభుత్వ ఉద్యోగి మరియు సేవకుడు. నిస్సి గాస్పెల్ మినిస్ట్రీస్ లో పాస్టర్ గా ఉన్నారు. నేను హైదరాబాద్ లో సెటిల్ అవ్వాలని, డబ్బు బాగా సంపాదించాలి అనుకున్నాను కాని, దేవుని ప్రణాళిక వేరుగా ఉండి. నేను మా తలిదండ్రులకు దేవుని పరిచర్యలో పాలిభాగస్తురాలిగా ఉండాలని దేవుని కోరిక. దయచేసి నన్ను మా కుటుంబాన్ని మీ ప్రార్ధనలో జ్ఞాపకము చేసుకుంటారని ఆశిస్తూ, మరియొక సారి నా హృదయపూర్వక వందనములు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

**గమనిక: సీయోను సందేశం గురించి మీ అభిప్రాయములు సజేషస్ బాక్స్ లో వేయగలరు...**



# సీయోను సందేశం

**ఆధ్యాత్మిక సంఘ మాస పత్రిక**

**ఆగష్టు - 2016** **సంపుటి : 2 సంచిక : 8**

**2016 సంఘ వాగ్ధానము**

**అందుకు—నా కృప నీకు చాలును, బలహీనతయందు నా శక్తి పరిపూర్ణమగుచున్నదని ఆయన నాతో చెప్పెను - 2 కొరింధి 12:9**

**And he said unto me, My grace is sufficient for thee: for my strength is made perfect in weakness.**

- 2 Cor 12:9

## సంఘ కాపరి లేఖ:

ఈ స్వాతంత్ర్యము అనుగ్రహించి మనలను స్వతంత్రులుగా చేసి దాస్యమను కాడి క్రింద నుండి విడిపించి, పాపశిక్షను తొలగించి, ఆయన రాజ్యవారసులుగా మనలను చేసిన రాజాధి రాజు ప్రభువులకు ప్రభుపైన యేసుక్రీస్తు నామమున మీకందరికి శుభములు.

ఇశ్రాయేలు ప్రజలను 40 సంవత్సరములు అరణ్యములో వారిని కాపాడిన దేవుడు మనలను కూడ గడిచిన 7 మాసములు తన కృపలో మన ప్రతి అవసరతలు తీర్చి విశ్వాస యాత్రలో ముందుకు కొనసాగుటకు మనకు తోడునీడై యుండిన యేసుక్రీస్తుకు కృతజ్ఞులమై ఉండాలి.

జులై మాసములో సంఘ వివిధ పరిచర్యలలో మీరందరు చూపిన ఆసక్తిని బట్టి, పాలుపంపులు కలిగియున్న విధానమును బట్టి అందరిని అభినందిస్తున్నాను. యవ్వనస్తుల ZYF సహవాసములో ఏర్పాటు చేయబడిన యాకోబు పత్రిక 5 అధ్యాయముల క్విజ్ లో(Quiz) 22మంది యవ్వనస్తులు ఆశక్తితో పాలుపొందిరని విని సంతోషిస్తున్నాను. జరిగించుటలో సహాయపడిన వారిని అభినందిస్తున్నాను.

గడిచిన సంవత్సరమువలె ఈ సంవత్సరము కూడ **ఆగస్టు 15వ తారీఖు ఉ|| 5:30 గం||ల నుండి ఉ|| 9:30 గం||ల** వరకు “అరుణోదయ సిద్దపాటు ప్రార్ధన సహవాసము” జరుగుటకు అందరు ఆశక్తితో ప్రార్ధించి పాల్గొనండి. ప్రభువు చిత్తమైతే ఆదినము జరుగు ప్రార్ధన సహవాసములో సంఘముతో వాక్యం పంచుకుంటాను.

మీ అందరి ప్రార్ధనలవలన ప్రభువు మాకు మంచి ఆరోగ్యం అనుగ్రహించి కుమారుని కుటుంబముతో, రక్తసంబంధులతో గడుపుటకు ప్రభువు సహాయమిస్తున్నాడు. అంతేకాకుండ పరిచర్యలో వాడబడుటకు మార్గములు తెరిచాడు.

సెప్టెంబర్ మాసములో 1-4 వరకు జరుగనైయున్న సంఘ 19వ వార్షికోత్సవ సభల కొరకు, సీయోను మధుర గీతముల రెండవ ముద్రణ కొరకు ప్రార్థించి మీ సహకారము ఇస్తారని ఆశిస్తున్నాను. సంఘ సభ్యులలో ఉన్న వివిధ ఆలోచనలను బట్టి గడిచిన రెండు మాసములు జరిగిన ZION CORPORATE GET-TOGETHER ఈ మాసము నుండి ZION EMPLOYEES GET-TOGHETHER గా పిలువబడునని తెలియజేయుచున్నాను. ఆశక్తి కలిగినవారు ప్రతి మొదటి ఆదివారము మ|| 12:30 గం||ల నుండి మ|| 1:30 గం||ల వరకు మేడగదిలో సహవాసం (UPPER ROOM) కలిగియుంటారు. బెయెర్షేబ సంఘము (ఉప్పుగూడ) 4వ సంఘ వార్షికోత్సవము ప్రభువు నామ ఘనత కొరకు జరుగునట్లు ప్రార్థించండి.

వీలైనంత త్వరలో మీ మధ్యకు వచ్చి పరిచర్యలో సహవాసము కలిగి ఉండాలని ఆశిస్తు ఎదురుచూస్తున్న మీ కాపరి...

- రెవ. జాన్ పాల్ రెడ్డిపోగు

## నిజ స్వాతంత్ర్యము పొందిన విశ్వాసివా!

మన దేశమునకు ఆగస్టు 15, 1947 స్వాతంత్ర్యము అనుగ్రహింపబడినది. అనగా మన దేశము బ్రిటిషు వారి అధికారము నుండి విడుదల పొందినది. ఆనాటి నుండి ఈనాటి వరకు స్వంతంత్రులుగా ఉంటు ఆ దినమును ప్రతి సంవత్సరము జ్ఞాపకము చేసుకుంటూ సంతోషించుచున్నాము. అలాగే ఇతర దేశస్థులు కూడ వారి దేశ స్వాతంత్రమును బట్టి సంతోషిస్తారు. ఏ దేశానికి చెందిన వారమైన ఈ స్వాతంత్ర్యము చిరకాలం ఉండేది కాదు, ఒక దినము ఈ భూమిని విడువ వలసిన వారమైయున్నాము.

"మా పితరులందరివలెనే మేమును నీ సన్నిధిని అతిథులమును పరదేశులమునై యున్నాము, మా భూనివాసకాలము నీడ యంత అస్థిరము, స్థిరముగా ఉన్నవాడు ఒకడును లేడు" 1 దిన 29:15.

"నీవు మనుష్యులను మంటికి మార్చుచున్నావు – నరులారా తిరిగి రండని సెలవిచ్చుచున్నావు" కీర్తన 90:3.

దీనిని బట్టి చూస్తే స్వాతంత్ర్యము పొందామని సంతోషించుచున్నాము కాని, అది స్థిరమైనది కాదని గుర్తించవలసిన వారముగా ఉన్నాము. అపో. యోహాను దేవుడాయనకు అనుగ్రహించిన పరలోక ప్రత్యక్షత గురించి వ్రాస్తూ "అంతట నేను క్రొత్త ఆకాశమును క్రొత్త భూమిని చూచితిని"ప్రకటన 21:1. అనగా ఈ భూమి గతించిపోయేదని తెలియచేయబడినది. మట్టి శరీరము మన్నైపోతుంది అయితే ఆత్మదాని దయచేసిన దేవుని దగ్గరకు వెళ్తుందని ప్రసంగి పలికాడు. "అది త్వరగా గతించును మేము ఎగిరిపోదుమని మోషే భక్తుడు వ్రాసాడు" .

ఎవరి ఆత్మ వెళ్తుంది? ఎవరైతే క్రీస్తు అనుగ్రహించిన స్వాతంత్ర్యము పొందారో



వారి ఆత్మ దేవుని దగ్గరకు వెళ్తుంది. అదేమనగా – "యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల నీవు రక్షింపబడుదువు" రోమా 10:9. దీనిని బట్టి చూస్తే నీవు నేను స్వాతంత్ర్యము పొందిన దేశములో జీవిస్తుండవచ్చు కాని, క్రీస్తు అనుగ్రహించిన స్వాతంత్రము నీవు పొందకుండ ఉంటే విడచిపెట్ట బడుతావు. విశ్వసించిన వారికే అక్కడ ప్రవేశము. యేసుక్రీస్తు అనుగ్రహించిన స్వాతంత్రము పొందిన విశ్వాసివా? "ప్రయాసపడి భారము మోయుచున్న సమస్త జనులారా..." ఆయన దగ్గరకు వచ్చి నీ పాప భారమంత ఆయనకు అప్పగించి పాపపరిహారము పొంది, దేవునిచేత కట్టబడిన నిత్యమైన నివాసములో ఉంటావని నిరీక్షణ కలిగిన విశ్వాసిగా జీవిస్తున్నావా?

ఆయా దేశములకు చెందినవారు ఆదేశ పౌరులుగా (CITIZENS) ఉన్నారు కాని, అనేకులు క్రీస్తు అనుగ్రహించిన స్వాతంత్ర్యము పొందలేదు. వారు నశించుట దానిని అనుగ్రహించిన దేవునికి ఇష్టము లేదు. అట్టివారి కొరకే ఆయన నిన్ను, నన్ను ఏర్పరచుకున్నాడు. 2016 స్వాతంత్ర దినము ఒక్కరికైనా యేసుక్రీస్తు అనుగ్రహించిన స్వాతంత్ర్యము దానిలోనున్న సంతోషము, అది నిత్య స్వాతంత్ర్యమునకు నడిపిస్తుందని చెప్పడానికి ఈ దినమే తీర్మానించుకో! అలాచేస్తే, ఒక నశించు ఆత్మ- పరమునకు వెళ్ళుటకు సహాయపడతావు.

ఈ ప్రశ్న నిన్ను, నన్ను పాపము నుండి విడిపించి స్వతంత్రులుగా చేసి, పరలోకవైభ వారసులనుగా చేసిన దేవుని కుమారుడైన యేసుక్రీస్తు అడుగుచున్నాడు. అపో. పౌలు కొరింథి సంఘమునకు 2000 సం||ల క్రితం ఉత్తరము వ్రాస్తూ "సువార్తను ప్రకటింపవలసిన భారము నా మీద మోపబడియున్నది. అయ్యో, నేను సువార్తను ప్రకటింపకపోయిన యెడల నాకు శ్రమ" 1కొరింథి 9:16. ఈ దినము నీ తీర్మానము రక్షించిన ప్రభువునకు తెలియజేస్తే ఆశీర్వదించబడుతావు.

*"పాపిని పిలిచావు పాప భారము మోసావు*

*నన్ను పిలిచావు పాపినైన నన్ను రక్షించావు."*

**CHAMPS FOR CHRIST**

**21st AUGUST to 25th SEPTEMBER 2016**

**పిల్లలకు తలిదండ్రులకు శుభవార్త!**

**ఆత్మీయ కార్యక్రమములో పాలుపొందుటకు మరియొక తరుణము.**

తలిదండ్రులు మీ పిల్లలను ప్రోత్సహించండి. పిల్లలు మీ Parentsని సంతోషపరచండి. Sunday School Teachers ఉచితముగా మీకు సహాయపడుతారు. ఇది మీకు గొప్ప తరుణము. పాలుపొంది బహుమానములు తెస్తారు కదూ! BEST OF LUCK

**గమనిక :**

ప్రియమైన పాఠకులు! మీరు వాక్యంలో ఇంకా లోతైన విషయాలు తెలుసుకోవాలనే ఉద్దేశంతోనే క్విజ్ వేస్తున్నాము. దయచేసి కొంత సమయం కేటాయించి చదివి క్విజ్ వ్రాయుటకు ప్రయత్నం చేయగలరు. చదివి వ్రాయుట వలన క్రొత్త విషయాలు మాత్రమే కాదు ఆ సమయములో వాక్యముతో దేవుడు మీతో మాట్లాడుతాడు. పరిశుద్ధాత్మ మిమ్ములను నడిపించును.

జవాబులు వాక్యమంత వ్రాయకుండ సరియైన పదములను రిఫరెన్సులతో వ్రాయండి.

**బైబిల్ క్విజ్ 19**

## యిర్మీయా 1 నుండి 25 అధ్యాయములు

1.దేని వలన నెమ్మది కలుగునని యెహోవా సెలవిచ్చాడు?

2. యెరూషలేము రక్షించబడాలంటే ఏమి చెయ్యాలి?

3. ఏ విధముగా దేవుడు యూదా, యెరూషలేము నివాసుల గర్వమును భంగపరిచెను?

4. ఎవరు, ఎవరిని దేనితో కొట్టుటకు రండని పిలుపునిచ్చారు?

5. ప్రవక్త ఏమి చెప్పక మానలేనని అంటున్నాడు?

6. ఎన్ని సంవత్సరములు ప్రవక్తకు దేవుని వాక్కు ప్రత్యక్షమైనది?

7. ప్రజలు ఎన్ని దినములు దేవుని మరచియున్నారు?

8. దేవుని మందిరము దొంగల గుహయైనదని ఎక్కడ ఉన్నది?

9. ఎందుకు, దేనిని బట్టి అతిశయించాలి?

10. ప్రజలు దేనికొరకు దేనిని మార్చుకున్నారు?

**సమాధానములు వచ్చే సంచికలో**

**క్విజ్ 18 సమాధానములు:** 1. దయగలవాడు గనుక (22:27) 2. మీతో రానని అన్నందుకు 3. మూడు 4. సాయంకాలమందు 5. 2 సం|| 1వ నెల మొదటి దినము 6. ప్రజలు పాపము చేయకుండునట్లు 8. అమాలేకీయులతో 9. ఆహరోను, ఇశ్రాయేలీయుల పెద్దలు 10. ఆ దేశపు నివాసులతో నిబంధన చేసుకొనకూడదు

**క్విజ్ 18 - 10 సమాధానములు వ్రాసినవారు:** 1.Jyothi Christopher 2. Ch. Jyothi

**క్విజ్ 18 - 9 సమాధానములు వ్రాసినవారు:** 1. Y. Mary Prasad

**క్విజ్ 18 - 8 సమాధానములు వ్రాసినవారు:** 1. V. Ruth 2. K. Madhavi

**క్విజ్ 18 - 7 సమాధానములు వ్రాసినవారు:** 1. Y. Martha 2. Vijaya Prasad



**బైబిల్ క్విజ్ 12**

**సండేస్కూల్ క్విజ్ 15 సం||ల లోపు పిల్లలకు**

## ఆదికాండం 26 నుండి 50 అధ్యాయములు

1. యెహోవా దీవించిన చేను సువాసనవలె ఉన్నదని యాకోబు ఎవరి గురించి అన్నాడు?
2. యాకోబు కుమారులు ధాన్యమును దేని మీద తీసుకొని వెళ్ళారు?
3. యోసేపు తన అన్నలను చూచి ఏడ్చినప్పుడు ఎవరు చూసారు?
4. యాకోబు శవమును ఎవరు సిద్దపరిచారు?
5. ఐగుప్తుకు యాకోబు కుటుంబపువారు ఎంతమంది వెళ్ళారు?
6. కల భావం చెప్పుట ఎవరి ఆధీనంలో ఉందని యోసేపు అన్నాడు?
7. యోసేపు మందలను మేపుచున్న తన అన్నలను ఎక్కడ కలుసుకున్నాడు?
8. మహనయీము ఏ వచనములో ఉన్నది?
9. బేతేలు అనగా (అర్థం)?
10. యోసేపు ఎన్ని సంవత్సరములు బ్రతికెను?

**క్విజ్ 11 కి సమాధానములు వ్రాసినవారు:** 1. V. Koti Babu

## దేవునిపోలి నడుచుకొనుడి...! ఎఫెసి 5:1-14

**ఎలా నడుచుకోవాలి?**

⇒ జారత్వము, అపవిత్రత, లోభత్వము, బూతులు, పోకిరిమాటలు, సరసోక్తులు ఇలాంటివి మన నోట రాకుండా చూచుకోవాలి. కృతజ్ఞత వచనమే మన నోట ఉండాలి.

⇒ వ్యర్థమైన మాటలు మాట్లాడువారికి దూరముగా ఉండాలి.

⇒ ప్రభువుకు ఏది ఇష్టమైనదో( మంచితనము, నీతి, సత్యము అనునవి) వాటిలో నడుచుకోవాలి.

**ఎందుకు నడవాలి?**

⇒ పరిమళ వాసనగా ఉండుటకు పిలువబడిన మనము నిద్రించకూడదు (పాపములో నిలువకూడదు).

⇒ క్రీస్తు మన మీద ప్రకాశిస్తున్నాడు గనుక వెలుగులో నడవాలి.

గమనిక : **సీయోను సంఘ పరిచర్య ద్వారా లేదా సీయోను సందేశము ద్వారా మీరు బలపరచబడిన వ్యక్తిగత సాక్ష్యములు ఉంటే సీయోను సందేశములో ముద్రించుటకు కాగితము మీద వ్రాసి కాపరి గారికి అందజేయగలరు. ముద్రించుటలో తుది నిర్ణయం కాపరి గారిదే అని గమనించగలరు.**